క్లుప్తంగా

వసతుల కల్పనకు నిరంతరం కృషి

మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి


అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న విజయలక్ష్మి

శంకర్‌పల్లి: మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 14వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో వసతులు కల్పిస్తామన్నారు. పారిశుధ్యం మెరుగులో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, కౌన్సిలర్ శ్వేత, నాయకులు ప్రవీణ్‌కుమార్, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బోనాలు


బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

షాబాద్: మండల కేంద్రంలో గురువారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గ్రామంలోని ప్రెస్కో కంపెనీలో మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కళాకారుల ఆట, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రెస్కో యజమాని రవి, షాబాద్ మాజీ సర్పంచ్ వెంకట్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బోరు పనులు ప్రారంభం


బోరు తవ్వకం పనులను ప్రారంభించిన కౌన్సిలర్ కౌసల్య తదితరులు

షాద్‌నగర్: పట్టణంలోని 27వ వార్డు న్యూసిటీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న పార్కులో బోరు వేసే పనులను గురువారం కౌన్సిలర్ కౌసల్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకు కాలనీలో పార్కు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, రాఘవేందర్, సలీం, పాండు, ఇస్నాతి అంజయ్య, రమణ, శివశంకర్, నర్సింహారెడ్డి, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీకి ఘన సన్మానం


వెంకట్‌రాంరెడ్డిని సన్మానిస్తున్న సంఘం నాయకులు

షాద్‌నగర్: మాదాసి కురువ కులస్థులను ఎస్సీ జాబితాలో చేర్చి వెంటనే కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని జెడ్పీ సమావేశంలో ఫరూఖ్‌నగర్ జెడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి కలెక్టర్‌ను కోరారు. జెడ్పీ సమావేశంలో మాదాసి కురువ సంఘం తరపున గళం విప్పిన జెడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డిని గురువారం ఆ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివరాములు, తాలూకా అధ్యక్షుడు వెంకటేష్, నాయకులు సత్తయ్య, నర్సింలు, శ్రీశైలం, వీ బాల్‌రాజ్, విఠలయ్య, బీ బాల్‌రాజ్, చెన్నయ్య, రమేష్, వీ శ్రీకాంత్, సురేష్, ఆంజనేయులు, చెన్నకేశవులు, బాలయ్య, మల్లేష్, వంశీ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన


హోమంలో పాల్గొన్న దంపతులు, భక్తులు

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలం పెద్దఎల్కిచర్ల గ్రామంలో గురువారం పోచమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. పూజారి శివ శ్రీ మఠం నటరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి హోమం, రుద్ర హోమాలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోచమ్మను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు, అన్నదానం చేశారు.


చేవెళ్లలో అంబేద్కర్, పూలే విగ్రహాలకు పూలమాలలు వేస్తున్న సీఐటీయూ నాయకులు, జీపీ కార్మికులు


కొందుర్గు పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి


శంకర్‌పల్లి: ఎంపీడీఓ వెంకయ్యగౌడ్‌కు సమ్మె నోటీసు ఇస్తున్న పంచాయతీ కార్మికులు

జీపీ కార్మికుల సమస్యలు పట్టవా?

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్

చేవెళ్ల: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ ఆరోపించారు. గురువారం చేవెళ్ల ఎంపీడీఓ కార్యాలయం నుంచి జీపీ కార్మికులు ర్యాలీగా వెళ్లి అంబేడ్కర్, పూలే విగ్రహాలకు పూల మాలలు వేసి సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ.. తమ సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్మికులు ప్రభుత్వాన్ని కోరినా స్పందన లేదన్నారు. అందుకే వారు సమ్మె బాట పట్టారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12,739 గ్రామ పంచాయతీల్లో 50వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. కార్మికులవి న్యాయమైన కోర్కెలని అన్నారు. పీఆర్సీ కమిషన్ ప్రకటించి మేరకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగి వచ్చి కార్మిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు నర్సింహ, కార్మికులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల నిరవధిక సమ్మె

కేశంపేట: డిమాండ్ల పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచంద్రయ్య పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రతతో పాటు జీఓ 60 ప్రకారం వేతనాలను చెల్లించాలని కోరారు. తమ డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, కార్మికులు రవి, పారేష, యాదయ్య, జంగయ్య, అంజయ్య, చంద్రయ్య, భిక్షమయ్య, రోశయ్య, మల్లేశ్, రాములు, పద్మమ్మ, నర్సమ్మ, పెంటమ్మ, స్వరూప, యాదమ్మ పాల్గొన్నారు.

శంకర్‌పల్లి మండలంలో..

శంకర్‌పల్లి: పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్ ఆరోపించారు. గురువారం శంకర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకయ్యగౌడ్‌కు పంచాయతీ కార్మికుల సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీపీ కార్మికులతో ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయిస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో యూనియన్ మండల నాయకులు మల్లారెడ్డి, నర్సింహ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం ఇవ్వాలి

కొందుర్గు: గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని సీపీఎం ఉద్యోగ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం కొందుర్గు బస్టాండ్ ఆవరణలో గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి గోపాల్, ఐటీయూసీ మండల అధ్యక్షుడు, నాయకులు నర్సింలు, నర్సమ్మ, మంజుల, జయమ్మ, సత్యమ్మ, జంగమ్మ, అంజయ్య, రవి, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మొయినాబాద్ రూరల్: పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ మండల కన్వీనర్ ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం వద్ద పంచాయతీ కార్మికులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఇతర ఉద్యోగుల తరహాలో పంచాయతీ కార్మికులకు అన్ని సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కార్మికులు చంద్రశేఖర్, రాములు, రత్నం, ఆంజనేయులు, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

షాబాద్‌లో నిరసన

షాబాద్: పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్ డిమాండ్ చేశారు. గురువారం షాబాద్ మండల పరిషత్ కార్యాలయం వద్ద పంచాయతీ కార్మికులు సమ్మె చేపట్టారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు భీమయ్య, కార్యదర్శులు నర్సింహ, కారోబార్‌లు అమరేందర్‌రెడ్డి, మురళీ, రాఘవేందర్, నాగర్‌గూడ అంజయ్య, సుగుణమ్మ, స్వరూప, సాయిలు, రవి, అనంతయ్య పాల్గొన్నారు.


కేశంపేట: నిరవధిక సమ్మెలో పాల్గొన్న పంచాయతీ కార్మికులు


మొయినాబాద్ రూరల్: ఎంపీడీవో కార్యాలయం వద్ద..


షాబాద్‌లో నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు

పంచాయతీ భూమి ఆక్రమణపై ఫిర్యాదు

నందిగామ: మండలంలోని నర్సప్పగూడ గ్రామ పంచాయతీకి చెందిన లక్షల విలువ చేసే భూమిలో హద్దు రాళ్లను తొలగించి ఆక్రమించుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గ్రామ కార్యదర్శి జానకీరాం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మూడు రోజుల క్రితం ఫిర్యాదు చేసినా ఎలాంటి విచారణ జరపలేదని జానకీరాం గురువారం తెలిపారు. ఈ విషయమై నందిగామ ఇన్‌స్పెక్టర్ సురేష్‌ను వివరణ కోరగా.. గ్రామ కార్యదర్శి ఫిర్యాదు చేసిన విషయం తన దృష్టికి రాలేదని, విషయం తెలుసుకొని కేసు నమోదు చేస్తామని చెప్పారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు


షాద్‌నగర్: గణపతి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

షాద్‌నగర్: సంకటహర చతుర్థిని పురస్కరించుకొని పట్టణంలోని గణపతి ఆలయంలో గురువారం బీఆర్‌ఎస్ నేత సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కౌన్సిలర్ ఈశ్వర్ రాజు, గ్రంథాలయ కమిటీ వైస్ చైర్మన్ మహేశ్వర్, గ్రంథాలయ కమిటీ డైరక్టర్ గోపాల్, నాయకులు సుజీవన్, వెంకటేష్ గౌడ్, కోటిలింగం, శేఖర్, కృష్ణయ్య, శ్రీనివాస్, ఆలయ ట్రస్టు సభ్యులు శంకర్‌లాల్ లాహోటీ, ఓంప్రకాష్, కీర్తి శ్యాం, మహవీర్, పూజారి వికాస్ శుక్లా తదితరులు పాల్గొన్నారు.

శివమారుతీ ఆలయంలో..

పట్టణంలోని శివమారుతీ ఆలయంలో వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ విశాల, నాయకులు శ్రీకాంత్, జీ ఆంజనేయులు, ఎల్ ఆంజనేయులు, రాజశేఖర్‌రెడ్డి, కైలాష్‌నాథ్, శ్రావణ్, అర్చకులు సంతోష్, శివ, రాజ్‌గోపాల్ పాల్గొన్నారు.

గడపగడపకు బీజేపీకి విశేష ఆదరణ

పార్టీ నియోజకవర్గ నాయకుడు ప్రకాశ్


మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

చేవెళ్ల: గడపగడపకు బీజేపీ కార్యక్రమానికి ప్రజల్లో విశేష ఆదరణ లభిస్తోందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కంజర్ల ప్రకాశ్ అన్నారు. చేవెళ్ల మండలం పలుగుట్ట గ్రామంలో గురువారం బూత్ అధ్యక్షుడు హేమంత్‌రెడ్డి ఆధ్వరంలో గడపగడపకు బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోదీ తొమ్మిదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రంలో కూడా బీజేపీ అధికారంలోకి వస్తే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయమన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా నాయకుడు ఎం నర్సింహారెడ్డి, జిల్లా కార్యదర్శి జి.వెంకట్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు పాండురంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అనంత్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రామ్‌రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చేవెళ్లలో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

హరితహారంతో పచ్చదనం


ప్రజలకు మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ నవీన్‌కుమార్

కేశంపేట: హరితహారం ద్వారా మొక్కలు నాటడంతో గ్రామాలు పచ్చదనంతో కళకళలాడుతున్నాయని కొత్తపేట సర్పంచ్ నవీన్‌కుమార్ అన్నారు. హరితహారంలో సర్పంచ్ గ్రామంలోని ప్రతి ఇంటికీ మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తమ ఇంటి ఆవరణలోని ఖాళీ స్థలంలో మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. అనంతరం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్‌లను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఓ మనోహర్, నాయకులు యాదయ్య, జగన్‌రెడ్డి, గణేష్ గౌడ్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు శ్రీనివాస సాగర్, ఇన్‌చార్జ్ హెచ్ఎం శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది, నాయకులు యాదయ్య గౌడ్, బాలయ్యగౌడ్, ఆంజనేయులు, శంకర్ పాల్గొన్నారు.

పది రూపాయల భోజనం ప్రారంభం

షాద్‌నగర్: పట్టణంలోని విజయ్‌నగర్ కాలనీలో శ్రీ రామలింగేశ్వర సహకార సమితి సహకారంతో షాద్‌నగర్ ఉపాధ్యాయ సేవా వారధి కల్ప వృక్ష ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిరుపేదల కోసం పది రూపాయలకే భోజనాన్ని అందిస్తున్నారు. గురువారం ఈ కార్యక్రమాన్ని యువ కవి రవిప్రకాష్ హర్మాళ్, హరిణి దంపతులు ప్రారంభించారు. పేదలకు తక్కువ ధరకే మంచి భోజనాన్ని అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వారు ఉచిత భోజనానికి రూ. 2110 విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆశం బాబు, బుచ్చయ్య, తిరుపతయ్య, శ్రీశైలంగౌడ్, రామకృష్ణయ్య, లింగం, చంద్రమోహన్, బ్రహ్మయ్య, నందిగామ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేద్దాం

ఓబీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు చంద్రశేఖర్


కమిటీ నూతన సభ్యులకు నియామక పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

షాద్‌నగర్‌రూరల్: నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఓబీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఫరూఖ్‌నగర్ మండలం కమ్మదనం గ్రామ ఎస్సీ, బీసీ సెల్ కమిటీలను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే బడుగు బలహీన వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. బీసీ సెల్ గ్రామ అధ్యక్షుడిగా నర్సింలు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నర్సింలు యాదవ్, ఉపాధ్యక్షుడిగా కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా రాఘవేందర్, కార్యదర్శిగా రాజు, కోశాధికారిగా మాధవులు, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడిగా కృష్ణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాఘవేందర్, ఉపాధ్యక్షుడిగా కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, కార్యదర్శిగా చెన్నయ్య, కోశాధికారిగా కేశవులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అరుణ, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బసప్ప, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సాయిలు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శివ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోండి

కేశంపేట: దాతలు అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి మనోహర్ సూచించారు. మండలంలోని చౌలపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ సభ్యులు వాసుదేవరావు, పూర్ణచందర్‌రావు నోటు పుస్తకాలు అందజేశారు. ఫలక్‌నామా పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహమూద్ జాఫర్ పటేల్ పాఠశాలకు 20వేల విలువ గల వాటర్ ఫిల్టర్‌ను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జోసఫ్, ఉపాధ్యాయులు, సిబ్బంది నవీన్, శారద, అప్పారావు, రాఘవేందర్, మాధురి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థినికి నోటుపుస్తకాలు అందజేస్తున్న ఎంఈవో మనోహర్

గొప్ప జాతీయవాది శ్యాంప్రసాద్ ముఖర్జీ

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్: శ్యాం ప్రసాద్ ముఖర్జీ గొప్ప జాతీయవాది అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. జన సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతిని గురువారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడారు. ఒకే దేశం.. ఒకే ప్రధాని.. ఒకే రాజ్యాంగం ఉండాలని కోరిన మహనీయులు శ్యాంప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. దేశంలో అంతర్భాగమైన కాశ్మీర్‌కు స్వాతంత్ర్యం అనంతరం ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారని అన్నారు. కాశ్మీర్ వెళ్లాలంటే అక్కడి ప్రభుత్వంతో గుర్తింపు కార్డు తీసుకోవడం లాంటి విషయాలను ముఖర్జీ వ్యతిరేకించారని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి మోదీ 370 ఆర్టికల్‌ను రద్దు చేసి ముఖర్జీ ఆశయాలను నెరవేర్చారని అన్నారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జన సంఘ్‌ను స్థాపించి పోరాటం చేసి దేశం కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన గొప్ప జాతీయ వాది శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. దేశాభివృద్ధికి ప్రధాని మోదీ సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, వంశీకృష్ణ, వెంకటేష్, మురళీ, మోహన్‌సింగ్, మఠం రుషికేష్ పాల్గొన్నారు.

రోడ్డును అభివృద్ధి చేయండి

బీజేపీ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి

కొత్తూరు: మండలంలోని తిమ్మాపూర్ నుంచి మల్లాపూర్ మీదుగా గూడూరు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిని అభివృద్ధి చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. కొన్నేళ్ల నుంచి రోడ్డుకు మరమ్మతులు చేయకపోవడం వల్ల గుంతలమయంగా మారిందని తెలిపారు. దానికి తోడు ఈ రోడ్డులో ఉన్న మూలమలుపుల వద్ద రక్షణ చర్యలు లేవని, దీంతో తరచూ ప్రమాదాలకు జరుగుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి రోడ్డును అభివృద్ధి చేయాలని ఆయన కోరారు.

మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్‌రామ్

చేవెళ్ల: మండల కేంద్రంలో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పలు పార్టీల నాయకులు, జగ్జీవన్‌రామ్ యూత్ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ.. అట్టడుగువర్గాల అభ్యున్నతికి నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి జగ్జీవన్‌రామ్ అన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఎం కృష్ణారెడ్డి, రాముగౌడ్, రవీందర్, యూత్ కమిటీ సభ్యులు దర్శన్, దయాకర్ సాయి, యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యనారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, చేవెళ్ల సర్పంచ్ శైలజ, ఉప సర్పంచ్ యాదయ్య, నాయకులు ఆగిరెడ్డి, ఎంపీటీసీ రాములు, శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ నాయకులు అనంత్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, శ్రీనివాస్, ప్రవీణ్‌రెడ్డి, శర్వలింగం తదితరులు పాల్గొన్నారు.


మొయినాబాద్ రూరల్: హిమాయత్‌నగర్ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న శ్రీకాంత్ తదితరులు

ఘన నివాళి

మొయినాబాద్ రూరల్: బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకొని అని మొయినాబాద్ జెడ్పీటీసీ శ్రీకాంత్, అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి యాదవ్, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాహుఫ్ ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని హిమాయత్‌నగర్ చౌరస్తాలో గురువారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు జీవంత, శాంతి యువజన సంఘం మాజీ అధ్యక్షుడు మల్లేష్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు శేఖర్ పాల్గొన్నారు. చిన్నమంగళారం గ్రామంలో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రాములు, పద్మారావు, శంకర్ పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

షాబాద్: భారతదేశ తొలి ఉప ప్రధాని, గొప్ప సంఘ సంస్కర్త స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 37వ వర్ధంతిని గురువారం షాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎంపీటీసీలు చెన్నయ్య, అశోక్, వెంకటరెడ్డి, సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆయన సేవలు చిరస్మరణీయం

నందిగామ: బాబు జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు. గురువారం నందిగామలో జగ్జీవన్‌రావ్ వర్ధంతిని నిర్వహించారు. ఉప సర్పంచ్ కుమార్ గౌడ్, నాయకులు వెంకటయ్య, కృష్ణ, రమేష్, నర్సింహ, జంగయ్య, కృష్ణ, రాములు, నరేష్, సందీప్, ప్రవీణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి

షాద్‌నగర్ రూరల్: బాబు జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివని పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు మహ్మద్ బాబర్ అలీఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య పాల్గొన్నారు.


షాద్‌నగర్ రూరల్: నివాళులర్పిస్తున్న వీర్లపల్లి శంకర్ తదితరులు


షాబాద్: జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు